క్లుప్తంగా

ధర్నాకు తరలి రావాలి



బోధన్: ఆదివాసీలు, గిరిజనులు, దళితులు, ఇతర పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలనే డిమాండ్‌తో ఆదివాసీ అటవీ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన ధర్నాకు తరలి రావాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రతినిధి పడాల శంకర్ పిలుపు నిచ్చారు. ఆదివారం సాలూర మండలం తగ్గెలిలో నిర్వహించిన సంఘ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ ప్రభుత్వం తెచ్చిన 2022 అటవీ నియమాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భూములకు హక్కు పత్రాలు ఇచ్చే విషయంలో చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు.

షర్మిల అరెస్టు అన్యాయం



బోధన్: వైఎస్‌ఆర్‌టీపీ అ. దినేత్రి వైఎస్ షర్మిలను మహబూబాబాద్‌లో పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పార్టీ బోధన్ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ గౌతం ప్రసాద్ ఆదివారం అన్నారు. షర్మిలను వెంటనే విడుదల చేసి పాదయాత్ర యథావిధిగా కొనసాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. షర్మిలను తిట్టిన అక్కడి ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను వదిలేసి షర్మిలను అరెస్ట్ చేయడం అన్యాయన్నారు. హామీలను నెరవేర్చాలని అడుగుతున్న షర్మిలను వేధించడం సరికాదన్నారు.

రెంజల్ ఏఎస్సైగా బాబూరావ్



రెంజల్(బోధన్): రెంజల్ ఏఎస్సైగా బాబూరావ్ బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన లక్ష్మీనారాయణ నిజామాబాద్‌లోని 3వ టౌన్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వచ్చిన బాబూరావ్ ఆదివారం బాధ్యతలు తీసుకున్నారు. లక్ష్మీనారాయణను ఎస్సై సాయన్నతో పాటు సిబ్బంది సన్మానించారు.

చిక్కడపల్లిలో కుస్తీ పోటీలు



రుద్రూర్: చిక్కడపల్లిలో దివంగత తొలి గ్రామ సర్పంచ్ కిషన్ రావ్ పటేల్ స్మారకార్థం ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కుస్తీ పోటీలు ఉత్కంఠభరితంగా కొనసాగాయి. ప్రతి ఏడాది మహ శివరాత్రి మరుసటి రోజు కుస్తీపోటీలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. పోటీలకు చుట్టు పక్కల గ్రామాల నుండి కుస్తీ వీరులు తరలివచ్చారు. సర్పంచ్ పుష్పలత, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జన్నేపల్లిలో..

నవీపేట: శివరాత్రి ఉత్సవాలలో భాగంగా జన్నేపల్లి పురాతన శివాలయ ఆవరణలో వీడీసీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కుస్తీ పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ కుస్తీ పోటీలలో తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలకు చెందిన కుస్తీ యోధులు తలపడ్డారు. విజేతలకు రూ.100 నుంచి రూ. 5000ల వరకు చెల్లించారు.

ఠాణాకలాన్‌లో..

ఎడపల్లి(బోధన్): ఠాణాకలాన్‌లోని శివాలయం వద్ద కుస్తీ పోటీలు నిర్వహించారు పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మల్ల యోధులు పాల్గొన్నారు. సర్పంచ్ భాస్కర్ రెడ్డి, గ్రామస్తులు యాదగిరి గౌడ్, బిక్ష అనీల్, సురేష్ పాల్గొన్నారు.

అన్యమతస్తుల దాడులను అరికట్టాలి



పెర్కిట్(ఆర్మూర్): హైందవ మతంపై అన్యమతస్తుల దాడులను అరికట్టాలని బజరంగ్‌దళ్ తెలంగాణ ప్రాంత సంయోజక్ శివరాములు అన్నారు. పెర్కిట్‌లో ఆదివారం బజరంగ్‌దళ్ త్రిశూల్ దీక్ష నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దురిశెట్టి నరసింహ చారి, గౌరవ అతిథిగా శ్రీధరనంద భారతి, వక్తగా శివ రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా శివ రాములు మాట్లాడుతూ.. త్రిశూల్ దీక్ష తీసుకున్న 400 మందికి పైగా కార్యకర్తలు హిందూ ధర్మం, దేవుళ్లపైన వ్యక్తమవుతున్న వ్యతిరేకతను అరికట్టాలని సూచించారు. అలాగే ప్రతి శనివారం హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టాలన్నారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివాజీ జయంతి



బోధన్‌లో శివాజీ శోభాయాత్ర నిర్వహిస్తున్న హిందూవాహిని సభ్యులు



శోభాయాత్రలో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి దంపతులు, బీజేపీ నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాశ్‌రెడ్డి తదితరులు

మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. బోధన్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల పరిధిలో పలు సంఘాల ఆధ్వర్యంలో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు గ్రామాల శివాజీ విగ్రహాలు, చిత్రపటాలతో భారీ శోభాయాత్ర నిర్వహించారు. నేటి యువతకు, భవిష్యత్తు తరాలకు శివాజీ ఆదర్శప్రాయుడని వక్తలు కొనియాడారు. మహ్మదీయ రాజులపై దండయాత్ర చేసి హిందూ దేశాన్ని కాపాడిన మహోన్నత వ్యక్తని పొగిడారు.ఆయన అడుగుజాడల్లో నడవాలని, దేశభక్తి పెంపొందించుకోవాలని సూచించారు. పలు గ్రామాల్లో శివాజీ విగ్రహ నిర్మాణాలకు భూమిపూజలు చేశారు. **– సాక్షి నెట్‌వర్క్**



ఆర్మూర్‌టౌన్: బీజేపీ ఆధ్వర్యంలో..



విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

విగ్రహ స్థాపనకు భూమిపూజ

బోధన్‌రూరల్(బోధన్): అమ్దాపూర్‌లో శివాజీ మహరాజ్ విగ్రహ స్థాపనకు భూమిపూజ చేశారు. ఆదివారం ఆయన జయంతిని పురస్కరించుకుని గ్రామంలో గ్రామపెద్దలు ప్రత్యేక పూజలతో పనులు ప్రారంభించారు. గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.



అమ్దాపూర్‌లో భూమిపూజ చేస్తున్న గ్రామపెద్దలు



బషీరాబాద్‌లో శివాజీ మహరాజ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న స్థానికులు



మోర్తాడ్‌లో ..



వర్నిలో ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు



వేల్పూర్ మండలం జాన్కంపేట్‌లో ..



నవీపేట మండలంలోని జన్నెపల్లిలో..



జాన్కంపేట్‌లో..



కౌన్సిల్‌లో తీర్మానం చేసిన కౌన్సిలర్ల సన్మానం



రుద్రూర్ మండల కేంద్రంలో..



రెంజల్‌లో .. హిందూవాహిని ప్రతినిధులు



మాక్లూర్‌లో నివాళులర్పిస్తున్న స్థానికులు



శివాజీ విగ్రహానికి నివాళులర్పించడానికి వచ్చిన స్పీకర్ పోచారంను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు



ఆర్మూర్ పట్టణంలో శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

సూత్రధారులను కఠినంగా శిక్షించాలి

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి హత్యకు పన్నాగం పన్నిన పాత్రధారులతో పాటు సూత్రధారులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. ఆలూర్ మండల కేంద్రంలో ఆదివారం వారు మాట్లాడారు. ఎమ్మెల్యే హత్యకు కుట్ర జరగడం తీవ్ర ఆందోళనకు గురి చేసిందన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేని వారు తెరవెనుక హత్యాయత్నాలకు పాలుపడుతున్నారని ఆరోపించారు. హత్యకు కుట్ర పన్నిన వారిని త్వరగా పట్టుకోవాలని డీజీపీ, నిజామాబాద్ సీపీకి వినతి పత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆర్మూర్ ఎంపీపీ పస్క నర్సయ్య, జెడ్పీటీసీ సంతోష్ పాల్గొన్నారు.

‘ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం’

ఆర్మూర్‌టౌన్: ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం వారు సమావేశమై మాట్లాడారు. కౌన్సిలర్లు ఆకుల రాము, సుజాత రమేష్, రంగన్న, పండిత్ ప్రేమ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు

ఎమ్మెల్యేపై కక్ష సరికాదు

మాక్లూర్: కల్లెడి సర్పంచ్ లావణ్య భర్త ప్రసాద్‌గౌడ్ మరోసారి హత్యకు కుట్ర పన్నడం సరైనది కాదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బడుగు సత్యం అన్నారు. ఆదివారం మాణిక్‌భండార్‌లో ఆయన మాట్లాడారు. ప్రసాద్ తన ప్రవర్తన మార్చుకోకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

కనుల పండువగా శివపార్వతుల శోభాయాత్ర



బోధన్‌లోని శివాలయంలో కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

బోధన్‌టౌన్(బోధన్): మహా శివరాత్రిని పురస్కరించుకుని ఆదివారం బోధన్‌లో శివపార్వతుల శోభాయాత్ర కనుల పండువగా నిర్వహించారు. ఈ శోభాయాత్రను ఏకచక్రేశ్వర ఆలయంలో ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ బీర్కూర్ శంకర్‌లు ప్రారంభించారు. ఈ శోభాయాత్రకు బందోబస్తుగా 100 మంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని ఏసీపీ కిరణ్‌కుమార్ తెలిపారు.

శివపార్వతుల కల్యాణ మహోత్సవం

ఏకచక్రేశ్వరాలయంలో శనివారం రాత్రి శివపార్వతుల కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కల్యాణానికి ఆర్డీవో రాజేశ్వర్ దంపతులు హాజరయ్యారు. శివపార్వతులకు నూతన పట్టు వస్త్రాలు బహూకరించారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

వైభవంగా ఆయుత చండీయాగం



శోభాయాత్రలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అల్లె లావణ్య

పాల్గొన్న ప్రముఖులు

బోధన్: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని కరీంనగర్ విశ్వేశ్వర మహాపీఠం స్వామి ప్రణవానందస్వామి సారథ్యంలో పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఆయుత చండీ యాగం ఆదివారం ముగిసింది. ఆఖరిరోజు చండీమాత, శివపార్వతులు వారి సపరివార దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అల్లె లావణ్య దంపతులు పాల్గొన్నారు.

ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో వైదిక యజ్ఞం

నవీపేట: మండల కేంద్రంలోని హన్మాన్ ఆలయంలో ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం విశేష వైదిక యజ్ఞం నిర్వహించారు. సమాజ్ జిల్లా అధ్యక్షులు రామలింగం ఆధ్వర్యంలో యజ్ఞ క్రతువు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని అన్ని ఆలయాలలో యజ్ఞాలు పూర్తయ్యాక అన్ని గ్రామాలలో యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆర్య సమాజ్ మండల ప్రతినిధులు తెలిపారు.



పూజలు చేస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

రాజరాజేశ్వర ఆలయంలో..

పెర్కిట్(ఆర్మూర్): చేపూర్ రాజరాజేశ్వర ఆలయంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న మహా శివరాత్రి ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శివరాత్రి రోజున శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ముగింపు రోజున ఉత్సవాలకు కష్టపడి పని చేసిన పారిశుధ్య కార్మికులను సన్మానించారు. సర్పంచ్ ఇందూర్ సాయన్న, ఉప సర్పంచ్ శ్రీనివాస్, వీడీసీ అధ్యక్షుడు సాక్కం సంజీవ్ పాల్గొన్నారు.



నవీపేటలో యజ్ఞం నిర్వహిస్తున్న దృశ్యం

ఆలయంలో స్పీకర్ పూజలు

రుద్రూర్(పోతంగల్) : పోతంగల్ మండలం కారే గాం శివారులోని స్వయంభూ మహాదేవుని ఆలయంలో ఆదివారం స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. ఆలయం వద్ద ఫంక్షన్ హాల్ కోసం రూ.30 లక్షలు మంజూరు చేసినట్టు వెల్లడించారు. కార్యక్రమంలో బాన్సువాడ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి సురేందర్ రెడ్డి, జెడ్పీటీసీ శంకర్ పటేల్, వైస్ ఎంపీపీ గంగాధర్, ఏఎంసీ చైర్మన్ హమీద్, వైస్ చైర్మన్ కల్లూరి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంకాపూర్‌ను సందర్శించిన మహబూబ్‌నగర్ రైతులు



పెర్కిట్(ఆర్మూర్): అంకాపూర్ గ్రామాన్ని మహబూబ్ నగర్ జిల్లా రైతులు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మచ్చర్ల పూజిత కిశోర్ రెడ్డి, సీనియర్ రైతు కేకే భాజన్నతో సమావేశమై వ్యవసాయంలో అంకాపూర్ రైతులు అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు.పంట మార్పిడి విధానంతో అధిక దిగుబడులు సాధిస్తున్నట్లు సర్పంచ్ వివరించార. అనంతరం రైతులు అంకాపూర్‌లో సాగవుతున్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులు శ్రీనివాసులు, రాఘవేందర్, వెంకటేష్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాల విభజనలో బోధన్‌కు అన్యాయం



బోధన్: రాష్ట్రంలో జిల్లాలు, రెవెన్యూ డివిజన్‌ల విభజన ప్రక్రియ సమయంలో ప్రాచీన చరిత్ర, విశిష్టతలు కలిగి ఉన్న బోధన్‌ను పాలకులు విస్మరించడం వల్ల అన్యాయం జరిగిందని న్యాయవాదులు అన్నారు. ప్రత్యేక జిల్లా ఏర్పాటుకు అన్ని విధాలా అర్హతలు ఉన్నాయని పేర్కొన్నారు. బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఎదుట న్యాయవాదులు చేపట్టిన రిలే నిరహారదీక్షలు ఆదివారం నాటికి 63వ రోజుకు చేరాయి. దీక్షలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.గంగారెడ్డి, న్యాయవాది అర్జున్ రాండర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు వెంకటేష్‌లు కూర్చున్నారు. సీనియర్ న్యాయవాది సీహెచ్‌వీ హన్మంత్ రావు దీక్షలు ప్రారంభించారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

- ఆలయాల వద్ద అన్నదానాలతో ఉపవాస దీక్షలు విరమించిన భక్తులు



సిద్ధుల గుట్టపై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

సాక్షి నెట్‌వర్క్ : జిల్లావ్యాప్తంగా శివాలయాలు భక్తులతో సందడిగా మారాయి. పండుగ సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు ఆదివారం తెల్లవారుజాము నుంచి ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలతో భక్తులు ఉపవాస దీక్షలను విరమించారు. ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై గల ఆలయాల్లో ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా వివిధ ఆలయాల కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.



రెంజల్: శివాలయంలో బారులు తీరిన భక్తులు



కూనేపల్లిలో వెలసిన జాతర



కమ్మర్‌పల్లి: కసీర్ హన్మాన్ దేవాలయం వద్ద..



ముప్కాల్ మండల కేంద్రంలో పడిలేచిన మర్రి చెట్టు వద్ద..